ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.08.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సుజుకి కంపెనీ మాదిరిగా భారత్ లో వ్యాపారం విస్తృతి పెంచుకోవాలని వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష గోయల్ జపాన్ కంపెనీలకు పిలుపునిచ్చారు.

2. వైద్య పరికరాల రంగంలో నిబంధనలను సరళతరం చేసి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెంచామని ప్రభుత్వం ఈరోజు తెలియచేసింది.

3. దేశంలో అనేక చోట్ల భారీ వర్షాలతో తీవ్రమైన వరద పరిస్థితులు నెలకొన్నాయి.

4. ఉత్తర భారత దేశంలో చివరి శ్రావణ సోమవారం కారణంగా శివాలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.

--------------------------

**GOYAL-JAPAN**

భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించి, 'సుజుకి' (Suzuki) తరహాలో అద్భుతమైన విజయగాథలను సృష్టించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ జపాన్ కంపెనీలను కోరారు. భారతదేశంలో పనిచేస్తున్న జపనీస్ సంస్థల నుండి సుమారు 1,580 సుజుకి లాంటి కంపెనీలు వెలువడాలని తాము ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జపాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ యొక్క జపాన్ ఇండియా బిజినెస్ కన్సల్టేటివ్ కమిటీ భారత రాయబార కార్యాలయం సంయుక్తంగా టోక్యోలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశ యువ శ్రామిక శక్తి, వేగంగా విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక వృద్ధి ఆశయాలు జపాన్ వ్యాపార రంగాలకు

అపారమైన అవకాశాలను అందిస్తున్నాయని గోయల్ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల 75 వసంతాల వేడుకలను పురస్కరించుకుని, భారత్-జపాన్ దేశాలు తమ వ్యాపార సహకారాన్ని మరింత లోతుగా బలపరుచుకోవాలని, రాబోయే దశాబ్దానికి తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.భారతదేశంలో సగటు శ్రామిక వయస్సు జనాభా 30 సంవత్సరాల కంటే తక్కువగా ఉందని, రాబోయే అనేక దశాబ్దాల పాటు ఇదే యువత కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇది జపాన్ కంపెనీలకు భారీ ప్రతిభావంతుల బృందాన్ని (talent pool), అలాగే అత్యంత విశాలమైన వినియోగ మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నాటికి, అనగా 2047 నాటికి ప్రస్తుతం 4 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను 30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు.కాగా, వివిధ రంగాలకు చెందిన 200 మందికి పైగా భారతీయ వ్యాపార ప్రతినిధుల బృందానికి నేతృత్వం వహిస్తూ మంత్రి పీయూష్ గోయల్ ప్రస్తుతం నాలుగు రోజుల పర్యటన నిమిత్తం జపాన్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

**NSD**

-------------------------

**JAISHANKAR - RUSSIA**

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ రష్యా రాజధాని మాస్కోలో రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్‌తో కలిసి 'భారత్-రష్యా వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సాంస్కృతిక సహకార అంతర్-ప్రభుత్వ కమిషన్ 27వ సమావేశానికి నేడు సహ-అధ్యక్షత వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌ను కూడా ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ప్రాంతీయ ప్రపంచ స్థాయి కీలక అంశాలపై ఇరు దేశాల మంత్రులు పరస్పర అభిప్రాయాలను, దృక్పథాలను పంచుకోనున్నారు.

**NSD**

-------------------------

**AMIT SHAH – NSSC**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జరగనున్న 9వ జాతీయ భద్రతా వ్యూహాల సదస్సులో (National Security Strategies Conference) పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు భౌతిక వర్చువల్ విధానాలను మిళితం చేస్తూ హైబ్రిడ్ ఫార్మాట్‌లో కొనసాగనుంది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ భద్రతా దళాలు పోలీసు బలగాలకు చెందిన 850 మందికి పైగా అధికారులు ఈ సదస్సులో పాల్గొని, జాతీయ భద్రతకు ఎదురవుతున్న సమకాలీన అంశాలు సవాళ్లపై చర్చించనున్నారు.

**NSD**

-------------------------

**NSDC- AI AND SKILL TRAINING**

అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS) సహకారంతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSDC), కల్టస్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా దేశవ్యాప్తంగా క్లౌడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఏడబ్ల్యూఎస్ డిజిటల్ ట్రైనింగ్ కంటెంట్ ద్వారా 1 లక్ష 50 వేల మంది అభ్యర్థులకు ప్రాథమిక ఏఐ క్లౌడ్ పరిజ్ఞానాన్ని అందించడం, అలాగే 'AWS re/Start' ప్రోగ్రామ్ ద్వారా 10 వేల మందికి ఇంటెన్సివ్ జాబ్-రెడీ శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ.. అవకాశాలు భౌగోళిక పరిస్థితులు లేదా నేపథ్యం ఆధారంగా కాకుండా అందరికీ అందుబాటులో ఉండే 'వికసిత్ భారత్' దక్పథానికి ఈ కార్యక్రమం అద్దం పడుతుందని పేర్కొన్నారు. భారతదేశం నూతన ఆవిష్కరణలు, సాంకేతికత ప్రతిభకు గ్లోబల్ హబ్‌గా మారుతున్న తరుణంలో, టైర్-2, టైర్-3 పట్టణాల యువత కూడా భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పొందేలా సన్నద్ధం కావడం ఎంతో కీలకమని ఆయన అన్నారు.

**NSD**

-------------------------

## MEDICAL DEVICE REFORMS

వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం (Ease of Doing Business) లక్ష్యంగా వైద్య పరికరాల రంగంలో కేంద్ర ప్రభుత్వం కీలకమైన నియంత్రణ సంస్కరణలను చేపట్టింది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 'వైద్య పరికరాల నిబంధనలు, 2017' (Medical Devices Rules, 2017) లో మూడు ప్రధానాంశాలకు సవరణలు చేసినట్లు తెలిపింది. ఈ సంస్కరణల ద్వారా వైద్య పరికరాల అవుట్‌సోర్స్డ్ స్టెరిలైజేషన్‌కు సంబంధించిన నిబంధనలను సులభతరం చేయడం, పరీక్షా రుసుములను క్రమబద్ధీకరించి దేశవ్యాప్తంగా ఏకరీతి విధానాన్ని ప్రవేశపెట్టడం, క్లినికల్ ఇన్వెస్టిగేషన్ అవసరాల మినహాయింపు కోసం గుర్తించబడిన అధికార పరిధిలో 'యూరోపియన్ యూనియన్'ను చేర్చడం వంటి కీలక మార్పులు చేపట్టారు. ఈ సంస్కరణల ద్వారా నియంత్రణ ప్రక్రియలు మరింత సులభమవుతాయని, సమ్మతి ఖర్చులు (compliance costs) తగ్గుతాయని, పారదర్శకత పెరుగుతుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. అంతేకాకుండా, దేశంలో అత్యాధునిక, వినూత్న వైద్య పరికరాలు సకాలంలో అందుబాటులోకి రావడానికి ఇవి దోహదపడతాయని తెలిపింది. ఇది వైద్య పరికరాల నియంత్రణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో అంతర్జాతీయ నియంత్రణ సమ్మతిని పెంపొందించడంలో ఒక కీలక అడుగుగా నిలుస్తుందని వెల్లడించింది.

**NSD**

-------------------------

## BIHAR FLOOD

దేశంలో అనేక చోట్ల భారీ వర్షాలతో తీవ్రమైన వరద పరిస్తితులు నెలకొన్నాయి బీహార్‌లో గంగా నది నీటిమట్టం క్రమంగా పెరుగుతుండటంతో పాట్నా, వైశాలి, భోజ్‌పూర్, బక్సర్, భాగల్‌పూర్, ముంగేర్, సమస్తిపూర్ బెగుసరాయ్ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వందలాది ఎకరాల వ్యవసాయ భూములలో పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి.

పాట్నాలోని ప్రధాన ఘాట్ల వద్ద నది నీటిమట్టం హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తోందని కేంద్ర జలసంఘం వెల్లడించింది. వరద పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో, ఫరక్కా బ్యారేజీ గేట్లన్నింటినీ తెరవాల్సిందిగా బీహార్ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయమై బీహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితి తీవ్రతను వివరించారు. ఫరక్కా బ్యారేజీ అన్ని గేట్లను తెరిస్తే గంగా నది ప్రవాహం సాఫీగా సాగి, బీహార్‌లో వరద పరిస్థితిని అదుపు చేయడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై తక్షణమే స్పందిస్తామని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హామీ ఇచ్చింది.

**NSD**

-------------------------

**WEATHER**

ఒడిశాలో రాగల 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కటక్, అంగుల్, ఢెంకనల్, కాలాహండి  నవరంగ్‌పూర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా, మరో 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, పలు ఇతర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గజపతి, కొరాపుట్ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోవడంతో ప్రజలు నిత్యవసర సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద నీటి కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్  బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదులుతోంది. ఇది గంగాటిక్ పశ్చిమ బెంగాల్ మీదుగా ఉత్తర ఒడిశా వైపు పయనించే అవకాశం ఉంది. దీని ప్రభావంతో నేడు ఝార్గ్రామ్, పురూలియా జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తూర్పు మేదినీపూర్  దక్షిణ 24 పరగణాల జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

**NSD**

-------------------------

**UJJAIN MAHAKAL TEMPLE**

త్తర భారత దేశంలో చివరి శ్రావణ సోమవారం కారణంగా శివాలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో శ్రావణ మాస నాలుగో, చివరి సోమవారం కావడంతో పవిత్ర శ్రీ మహాకాల్‌ను దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగుతోంది. భక్తుల సౌలభ్యం కోసం మహాకాల్ ఆలయ తలుపులను తెల్లవారుజామున 2:30 గంటలకే తెరిచారు. అనంతరం స్వామివారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించి, పవిత్ర భస్మంతో ప్రత్యేక అలంకరణ చేశారు. వెండి కిరీటం, త్రిశూలం, రుద్రాక్షమాల పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెల్లవారుజామున 3:00 గంటల నుంచే ఆలయం ముందు భక్తులు బారులు తీరారు. కాగా, నేడు సాయంత్రం 4:00 గంటలకు మహాకాల్ భవాని ఊరేగింపు (పాలకీ యాత్ర) ప్రారంభం కానుంది. ఈ వేడుకలో భాగంగా శ్రీ చంద్రమౌళీశ్వర ప్రభువును పల్లకిలో ఉంచనున్నారు. సిక్కింలోని నాథూలా మార్గ్ గుండా సాగిన కైలాస మానససరోవర యాత్ర నేటితో ముగిసింది. ఈ యాత్రలో మొత్తం 10 విడతలుగా 464 మంది భక్తులు యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. జూన్ 20న ప్రారంభమైన ఈ యాత్ర, చివరి విడత యాత్రికులు గ్యాంగ్‌టక్‌కు తిరిగి రావడంతో ముగిసింది.

**NSD**

-------------------------

**GOYAL-JAPAN:** Union Commerce and Industry Minister Piyush Goyal today urged Japanese companies to expand their operations in India and create success stories similar to Suzuki and said that the country would like to see 1,580 Suzukis emerge from the Japanese firms operating in India. Addressing a round-table meeting with the Japan India Business Consultative Committee (JIBCC) of the Japan Chamber of Commerce and Industry (JCCI) and the Embassy of India, Goyal said India’s young

workforce, expanding economy and long-term growth ambitions offer significant opportunities for Japanese businesses. Goyal said India and Japan should use the 75th anniversary of diplomatic relations to deepen business collaboration and shape their economic partnership for the coming decade. The minister said India's average working-age population is below 30 years and is expected to remain young for several decades, offering Japanese companies access to a large talent pool and consumer market. He also highlighted India's ambition to grow from a $4 trillion economy currently to a $30 trillion economy by 2047, when the country marks 100 years of independence. Goyal is on a four-day visit to Japan leading an Indian business delegation of more than 200 representatives.

**MEDICAL DEVICE REFORMS:** The Government has undertaken key regulatory reforms in the medical device sector to promote Ease of Doing Business. Health and Family Welfare in a statement said that the reforms include amendments to the Medical Devices Rules, 2017 in three key areas. Simplification of provisions relating to outsourced sterilization of medical devices, introduction of uniform testing fees and inclusion of the European Union among recognized jurisdictions for waiver of clinical investigation requirements. The Ministry highlighted that the reforms are expected to simplify regulatory processes, reduce compliance costs, enhance transparency and predictability, and facilitate the timely availability of advanced and innovative medical devices in the country. It will also mark an important step towards strengthening the medical device regulatory ecosystem and promoting greater international regulatory convergence.

**BIHAR FLOOD:** The water level of the Ganga continues to rise in Bihar, causing flooding in low-lying areas of Patna, Vaishali, Bhojpur, Buxar, Bhagalpur, Munger, Samastipur and Begusarai districts. Crops standing on hundreds of acres of farmland have been damaged. According to the Central Water Commission, the water level of the river has risen above the danger mark at all major ghats in Patna.In view of the worsening flood situation, the Bihar government has urged the West Bengal government to open all the gates of the Farakka Barrage. Chief Minister Samrat Choudhary spoke to West Bengal Chief Minister

Shubhendu Adhikari over the phone and apprised him of the gravity of the situation. Mr. Choudhary said that opening all the gates of the Farakka Barrage could facilitate the flow of the Ganga and help control the flood situation in Bihar.West Bengal Chief Minister Shubhendu Adhikari has assured prompt action in this regard.

**ODISHA RAINFALL:** Odisha is bracing for another spell of very heavy rainfall, with the IMD forecasting intense rain over several parts of the state during the next 24 hours. The Red Warning, valid till this morning, covers five districts, Cuttack, Angul, Dhenkanal, Kalahandi and Nabarangpur, while Orange Warnings have been issued for 18 districts and Yellow Warnings for several others. Incessant rain in Gajapati and Koraput has disrupted normal life, damaged crops and inundated low-lying areas, with several places remaining marooned. ***In Gajapati and Koraput, incessant rainfall has severely affected normal life, with several low-lying areas inundated and people facing difficulties in accessing essential services. Floodwaters have damaged standing crops, while a number of areas remain marooned.***
**WB – WEATHER:** The depression formed over the North Bay of Bengal and adjoining coastal areas of West Bengal and Bangladesh is moving northwestwards. ***It is likely to move across Gangetic West Bengal towards north Odisha. As a result, a yellow warning has been issued for isolated heavy rainfall in Jhargram and Purulia districts today. Gusty winds of 30 to 40 kilometres per hour, accompanied by thunderstorms and rain, are forecast in East Midnapore and South 24 Parganas districts.***

**UJJAIN MAHAKAL TEMPLE**

In Madhya Pradesh, a large number of devotees are reaching Ujjain to offer prayers to Lord Mahakal on the fourth and last Monday of Shravan. The Mahakal Temple opened its doors at 2:30 AM. Lord Mahakal was first bathed with Panchamrit and then decorated with sacred ash. The idol was decorated with a silver crown, trident, Rudraksha garland and flowers. Long queues of devotees started forming at the temple from around 3 AM. The Mahakal procession will leave the temple at 4 PM today. Lord Chandramouleshwar will be placed in the palanquin. Different forms of

Lord Shiva will be seen on the chariots. The procession will start from Mahakal Temple and reach Ram Ghat. At Ram Ghat, Lord Mahakal will be worshipped with water from the Shipra River.

**AMIT SHAH – NSSC:** Union Home Minister Amit Shah will attend the 9th National Security Strategies Conference in New Delhi today. The two-day conference will be held in hybrid format, combining physical and virtual modes. Over 850 officers from various security forces and police forces from across the country will deliberate on various contemporary matters and challenges to national security during the conference.

**NSDC- AI AND SKILL TRAINING**: The National Skill Development Corporation (NSDC) and Cultus Education have announced the launch of a nationwide cloud and Artificial Intelligence skilling initiative in collaboration with Amazon Web Services (AWS). The programme aims to provide foundational AI and cloud literacy to one lakh 50 thousand learners through AWS digital training content and to offer intensive, job-ready training to ten thousand participants through the AWS re/Start program. Skill Development and Entrepreneurship Minister Jayant Chaudhary said the initiative reflects the vision of Viksit Bharat, where access to opportunities is not determined by geography or background. He noted that as India moves towards becoming a global hub for innovation, technology and talent, it is essential that country's youth in Tier 2 and Tier 3 towns also get the opportunity to equipped themselves with the skills needed for the jobs of the future. The initiative will cover all States and Union Territories, with special focus on youth in underserved communities.

**JAISHANKAR-RUSSIA VISIT:** External Affairs Minister S. Jaishankar has reached Moscow for a two-day visit to Russia. The Minister will co-chair the 27th Session of the India-Russia Inter-Governmental Commission on Trade, Economic, Scientific, Technological and Cultural Cooperation with Russian First Deputy Prime Minister Denis Manturov. During the visit, Dr Jaishankar will also meet Russian Foreign Minister Sergey Lavrov and exchange perspectives on regional and global issues.